సాక్షి అనకాపల్లి

శనివారం । 18 । ఫిబ్రవరి । 2023



విజయ వారధులు

గృహ సారథులే విజయవారధులని మంత్రి అమర్‌నాథ్ అన్నారు. 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమంలో పాల్గొన్నారు.

8లో



కేకే లైన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్

కేకే లైన్‌లో 8 వ్యాగన్లు బోల్తా పడడడంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. రెండు ఎక్స్‌ప్రెస్ సర్వీసులను రద్దు చేశారు.

8లో

వాతావరణం

అనకాపల్లి టౌన్: రాగల అయిదు రోజులు ఆకాశం మేఘావృతమై ఉంటుందని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వాతావరణ విభాగం శాస్త్రవేత్త ఎంజీజీఎస్ కుమారి శుక్రవారం పేర్కొన్నారు. ఉష్ణోగ్రతలు 31.7 నుంచి 32 డిగ్రీలు, గాలిలో తేమ 80 నుంచి 82 శాతం, గాలి గంటకు 3 నుంచి 4 కిలోమీటర్ల వేగంతో వీస్తుందన్నారు.

న్యూస్‌రీల్

ప్రశాంతంగా పర్యావరణ విద్య పరీక్ష

విశాఖ విద్య: ఇంటర్మీడియెట్ పర్యావరణ విద్య పరీక్ష శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 338 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. నిర్ణీత షెడ్యూల్ మేరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరిగింది. విద్యార్థులు సమయానికి హాజరయ్యేలా కళాశాల ప్రిన్సిపాల్స్ ముందస్తు ఏర్పాట్లు చేశారు. కేంద్రాల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మూడు జిల్లాల పరిధిలో 56,821 మంది పరీక్షకు హాజరుకాగా, 873 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని ఇంటర్మీడియెట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఉమారాణి తెలిపారు.

మహిళా డిగ్రీ కళాశాలలో సంస్కృత కోర్సు ప్రారంభం



పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

అల్లిపురం: విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సంస్కృత విశ్వ విద్యాలయం సహకారంతో 2022–23 సంవత్సరానికి సంస్కృతం సర్టిఫికెట్ కోర్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి సంస్కృత భాష ప్రాముఖ్యం, భారతీయ సంస్కృతి, భాషలు, సంప్రదాయాలను పరిరక్షించడంపై విద్యార్థులకు వివరించారు. సుందర్ రాజ్ పెరుమాళ్ సంస్కృతం నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఉన్నత విద్యావకాశాలు, సంస్కృతంలో వృత్తి అవకాశాలపై చర్చించారు. సంస్కృత విద్యా ఉపాధ్యాయుడు సుబ్రజీత్ పహాడి సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం కోర్సు, పాఠ్య ప్రణాళికపై మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి, ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ డి.అరుణపద్మ పాల్గొన్నారు.

సముద్ర విహారానికి జెట్‌స్కీ రెడీ



జెట్‌స్కీ స్పీడ్ బోట్

కొమ్మాది: రుషికొండ తీరంలో జెట్‌స్కీ స్పీడ్ బోట్ శుక్రవారం అందుబాటులోకి వచ్చింది. గతంలో రుషికొండ బీచ్‌లో రెండు జెట్ స్కీలను బోటు షికారుకు ఉపయోగించేవారు. అవి కాలక్రమేణా మరమ్మతులకు గురికావడంతో మూలకు చేరాయి. దీంతో పర్యాటకులకు బోటు షికారు దూరమైంది. తాజాగా చెన్నై నుంచి తెప్పించిన ఈ బోటును విజయవాడ వద్ద కృష్ణా నదిలో ట్రయల్ రన్ నిర్వహించి.. ఇక్కడ బీచ్‌లో ప్రారంభించారు.

భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్‌పై సమీక్ష



వివరాలు వెల్లడిస్తున్న మ్యాచ్ నిర్వాహక కమిటీ

విశాఖ స్పోర్ట్స్ : భారత్– ఆస్ట్రేలియా మ్యాచ్‌కు విశాఖ సిద్ధమవుతోంది. మార్చి 19న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి క్రికెట్ స్టేడియంలో డే అండ్ నైట్ మ్యాచ్ జరగనుంది. రెండో వన్డే ఏర్పాట్లపై నిర్వాహక కమిటీ శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పూర్తిగా మ్యాచ్ విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని నిర్వాహక కమిటీ వైస్ చైర్మన్, కలెక్టర్ మల్లికార్జున పేర్కొన్నారు. వైద్య సదుపాయాలు, టికెటింగ్ నిర్వాహణ తదితర అంశాలను స్వయంగా పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. వేసవి ప్రారంభం కానుండటంతో మ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చే పిల్లలు, పెద్దలను సైతం దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

నేడు, రేపు నామినేషన్లకు బ్రేక్

మహారాణిపేట (విశాఖ దక్షిణ) : రెండు రోజుల పాటు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికకు సంబంధించి నామినేషన్లను స్వీకరించబోమని కలెక్టర్, ఎన్నికల అధికారి డా.ఎ. మల్లికార్జున తెలిపారు. శనివారం మహా శివరాత్రి ప్రభుత్వ సెలవు. 19వ తేదీ ఆదివారం సెలవు కాడంతో నామినేషన్లు స్వీకరించడం జరగదన్నారు. సోమవారం నుంచి తిరిగి నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికకు సంబంధించి శుక్రవారం స్వతంత్ర అభ్యర్థి ఇల్లిపల్లి అప్పలరాజు నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జునకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆనందపురం మండలానికి చెందిన అప్పలరాజు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

శివోహం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ సుజాత

- మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు
- రాత్రి 11 గంటలకు మహాలింగోద్భవం
- పవిత్ర పుణ్యస్నానాలకు రేవులు సిద్ధం
- రక్షణ చర్యలు తీసుకున్న అధికారులు



స్నానాల రేవులో నాచును తొలగిస్తూ రక్షణ ఏర్పాట్లు చేస్తున్న ఎస్ఐ విభీషణరావు

చోడవరం/రావికమతం: మహాశివరాత్రి పూజలకు జిల్లాలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. శనివారం ప్రత్యేక పూజల కోసం ఆలయాల్లో భారీ ఏర్పాట్లు చేశారు. అతి పురాతన శివాలయాల సమాహారంగా విరాజిల్లుతున్న చోడవరం పరిసరాల్లోని దేవాలయాల్లో భారీ ఏర్పాట్లు చేశారు. చోడవరంలో మత్స్యరాజుల కాలంలో నిర్మించిన స్వయంభూ గౌరీశ్వరాలయం, మూడు ప్రధాన నదులు కలిసిన చోట వెలసిన ముద్దుర్తి శ్రీ సంగమేశ్వరస్వామి ఆలయాలు అతి పురాతనమైనవి. కోనేరు ఉన్న ప్రాచీన శివాలయాల్లో ఒకటైన చోడవరం స్వయంభూ గౌరీశ్వర స్వామి ఆలయం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. వేలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయంలో బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలతోపాటు రాత్రి 11 గంటల నుంచి మహాలింగోద్భవ కాలాభిషేకం పూజలు జరుగుతాయి. స్వామివారి నిజరూప దర్శనం ఉంటుంది. రాత్రికి జాగారం సందర్భంగా సురభి నాట్యమండలి ఆధ్వర్యంలో భారీ సెట్టింగ్‌లతో పాతాళభైరవి, భూకైలాస్ నాటకాలు ప్రదర్శించనున్నారు. శారదా, పెద్దేరు, బొడ్డేరు నదులు ఒకే చోట కలిసి పవిత్ర మహా శారదనదిగా మారే ముద్దుర్తి వద్ద 900 ఏళ్లనాటి సంగమేశ్వరుని ఆలయం పుణ్యక్షేత్రంగా భాసిల్లుతోంది. గౌరీపట్నం సమీపంలో పెద్దేరు మార్కమ్మ రేవులో కూడా స్నానాలు చేస్తారు. ఈ రెండు స్నాన ఘట్టాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు రక్షణ చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జుత్తాడ గ్రామంలో సుమారు 800 సంవత్సరాల క్రితం మత్స్యరాజులు కాలం నాటి శివాలయం ఉంది. ఇక్కడి స్ఫటిక లింగం ఓ ప్రత్యేకత. శారదానది ఒడ్డున ఉన్న గవరవరంలోని కాశీ విశ్వేశ్వరాలయంలో మూడు నందులు ఉండడం ప్రత్యేకత.

కళ్యాణపులోవ తిరునాళ్లకు సర్వం సిద్ధం

మహాశివరాత్రి సందర్భంగా శనివారం నుంచి మూడు రోజులపాటు నిర్వహించే కళ్యాణపులోవ మహాతిరునాళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.సుజాత, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) పి.సత్యనారాయణరావు, దిశ డీఎస్పీ కె.మహేశ్వరరావు శుక్రవారం అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయం వద్ద, స్నానాల రేవు వద్ద భక్తుల రక్షణ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

నాచు సమస్యకు పరిష్కారం

భక్తుల స్నానాల రేవులో నాచు సమస్యకు కొత్తకోట ఎస్ఐ విభీషణరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు పరిష్కారం కనుక్కున్నారు. నాచు లేకుండా ఒడ్డును శుభ్రం చేయడంతోపాటు స్నానాలు చేసే భక్తులకు రక్షణకు పొడవాటి కర్రలు కట్టి నెట్‌ను అమర్చారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ఎక్కడికక్కడ దడులు నిర్మించారు. ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ఆదేశాల మేరకు ఈ ఏడాది మధ్యాహ్నం ఉచిత భోజనంతో పాటు ఉదయం పూట అల్పాహారం ఏర్పాటు చేస్తున్నామని, 22 ప్రత్యేక కౌంటర్లలో వడ్డన జరుగుతుందని ఎంపీపీ పైల రాజు, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ పాడి పోతురాజు తెలిపారు. తహసీల్దార్ మహేశ్వరరావు ఏర్పాట్లను పరిశీలించారు.



శివరాత్రి పూజలకు ముస్తాబైన కళ్యాణపులోవ పోతురాజులబాబు కోవెల



గవరవరంలో మూడు నందుల ప్రాచీన శివాలయం

కమనీయం.. శ్రీ గౌరీపరమేశ్వరుల కల్యాణం



చోడవరంలో శ్రీ స్వయంభూ గౌరీశ్వర స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

చోడవరం: శ్రీ స్వయంభూ గౌరీశ్వరస్వామి కల్యాణం కమనీయంగా జరిగింది. కల్యాణ, శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ గౌరీపరమేశ్వరుల కల్యాణం చూసేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమైన ఉత్సవాలు 21వ తేదీ వరకు జరగనున్నాయి. స్వామివారి కల్యాణోత్సవంలో జంగమ సేవాసంఘం ప్రతినిధి భువనగిరి గౌరీశంకర్ దంపతులు పాల్గొని కల్యాణం జరిపించారు. ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతి, వెంకట్రావు పర్యవేక్షణలో వేదపండితులు వేదమంత్రాల మధ్య శ్రీ గౌరీపరమేశ్వరుల కల్యాణం కనువిందుగా జరిగింది. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నాదస్వర కచేరీ అందరినీ అలరించింది. రాత్రి సురభి నాట్యమండలి బాలగనాగమ్మ నాటికను ప్రదర్శించారు.

పెన్సిల్ ముల్లుపై పరమేశ్వరుడు



వెంకటేష్




పెన్సిల్ ముల్లుపై శివుడి రూపం

నిరాకారుడు, అర్ధనారీశ్వరుడు, లింగ స్వరూపుడైన పరమేశ్వరుడిని సూక్ష్మ రూపునిగా మార్చాడు నక్కపల్లి మండలానికి చెందిన సూక్ష్మ కళాకారుడు వెంకటేష్. మహాశివరాత్రిని పురస్కరించుకుని పెన్సిల్ మొనతో యోగ ముద్రలోనున్న శివుడిని చెక్కి ఔరా అనిపించాడు. మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత డాక్టర్ గట్టెం వెంకటేష్ పెన్సిల్ ముల్లుపై తయారు చేసిన పరమేశ్వరుడి రూపం ఆకట్టుకుంది. చార్‌కోల్ పెన్సిల్‌పై 14 మి.మీ. ఎత్తు, 8 మి.మీ. వెడల్పుతో సుమారు 4 గంటలు శ్రమించి శివుడి రూపాన్ని చెక్కినట్టు వెంకటేష్ తెలిపారు.

– నక్కపల్లి

దోస గింజలపై శంకరాభరణం గీతం



దోస గింజలపై రవికుమార్ రాసిన గీతం

మాకవరపాలెం: తూటిపాల గ్రామానికి చెందిన మైక్రో రైటర్ రవికుమార్ దోస గింజలపై శంకరాభరణం చిత్రంలోని శంకరా నాద శరీరా పరా గీతాన్ని రాశారు. శనివారం మహాశివరాత్రి సందర్భంగా దోస గింజలపై గీతాన్ని రాశానని, ఇందుకు 217 దోస గింజలను వినియోగించానని రవికుమార్ తెలిపారు.

నగదు రహిత లావాదేవీలే సురక్షితం



అనకాపల్లిలో విద్యార్థుల ప్రదర్శన

- బ్యాంక్ సంబంధిత మోసాలకు సాంకేతికతతోనే అడ్డుకట్ట
- ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాల్లో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ

సాక్షి, అనకాపల్లి : నగదు రహిత లావాదేవీలతో బ్యాంకు ఖాతాలు సురక్షితమని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. డిజిటల్ బ్యాంకింగ్, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, క్యూఆర్ కోడ్ స్కానింగ్, రూపే కార్డుల ద్వారా లావాదేవీలు చేస్తే.. బాంక్, ఏటీఎం మోసాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయొచ్చన్నారు. శుక్రవారం అనకాపల్లిలో ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా లీడ్ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్‌కు వచ్చే ప్రతి ఖాతాదారుడికి డిజిటల్ లావాదేవీలపై అవగాహన కోసం ఏటా మాదిరి ఈ ఏడాది కూడా వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. దీనికి బ్యాంక్ మేనేజర్లు బాధ్యత తీసుకుని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డివిజనల్ హెడ్ నటరాజన్ మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలపై ఖాతాదారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా డిజిటల్ బ్యాంకింగ్ సాంకేతికతపై నైపుణ్యం పెంచుకోవాలని, మోసపూరిత సందేశాలు వ్యక్తుల ఫోన్ సంభాషణలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏపీజీవీబీ ప్రాంతీయ అధికారి కిరణ్‌కుమార్, ఎస్‌బీఐ డివిజనల్ హెడ్ సత్యానంద్‌రావు, ఆర్‌బీఐ ఏజీఎం హనుమకుమారి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, భాష్యం స్కూల్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మహా శివరాత్రికి సర్వం సిద్ధం

బీచ్‌రోడ్డు (విశాఖ): సాగరతీరంలో శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే వేడుకలకు ఆర్కేబీచ్ ముస్తాబైంది. ఆర్కేబీచ్‌లో కోటి శివలింగాలను ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం 38వ మహా కుంభాభిషేకంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమంలో పలు పీఠాల అధిపతులు, టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పాల్గొనున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.



సాగరతీరంలో కోటి లింగాలు

అగ్ని యాప్‌తో ఆన్‌లైన్ సేవలు

- రేంజ్ పరిధిలో ఖాళీల భర్తీకి ప్రభుత్వానికి నివేదిక
- కొత్తగా పలు చోట్ల అగ్నిమాపక కేంద్రాలకు ప్రతిపాదన
- ఉత్తరాంధ్ర జిల్లాల అగ్నిమాపక అధికారి నిరంజన్‌రెడ్డి



అనకాపల్లి టౌన్ : విద్యుత్ ఓవర్‌లోడ్, పాత విద్యుత్ వైరింగ్ తదితర కారణాల వల్ల షార్టు సర్క్యూట్ జరిగి అగ్నిప్రమా దాలు ఎక్కువగా సంభవిస్తున్నట్టు ఉత్తరాంధ్ర జిల్లా ల అగ్నిమాపక(విశాఖ రేంజ్) అధికారి నిరంజ న్‌రెడ్డి తెలిపారు. స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాల యాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపకశాఖ వారం రోజుల కిత్రం కొత్తగా యాప్ (అగ్ని)ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్‌లో ఎన్‌వోసీ సర్టిఫికెట్స్, ఆన్‌లైన్ అనుమతులు, అనుసరించాల్సిన విధివిధానాలు, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అన్ని వివరాలు ఉన్నట్టు తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా అగ్నిమాపకశాఖలను నాలుగు విభాగాలు విభజించి రేంజ్ పరిధిలోనికి తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. విశాఖ రేంజ్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలను చేర్చినట్టు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు, రంపచోడవరంలో అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా మరో రెండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదించినట్టు పేర్కొన్నారు. అనకాపల్లి, యలమంచిలి యూనిట్లలో ఒక్కో వాహనం మాత్రమే ఉన్నాయని, మరో రెండు వాహనాల కోసం ప్రభుత్వానికి నివేదించినట్టు వెల్లడించారు. పరిశ్రమలు, పారిశ్రామిక కేంద్రాల్లో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అక్కడ సిబ్బందికి మాక్‌డ్రిల్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.



అనకాపల్లి అగ్నిమాపకశాఖను పరిశీలిస్తున్న నిరంజన్‌రెడ్డి

రేంజ్ పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు పేర్కొన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమరలో కొత్తగా అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సబ్బవరంలో ప్రైవేట్ భవనంలో అగ్నిమాపకశాఖ ఉందని, ప్రభుత్వ స్థలంలో నూతన భవనం నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఫైర్ అధికారి లక్ష్మణస్వామి, వివిధ మండలాల అధికారులు రామస్వామి, నర్సింగరావు, రాంబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు సంజీవిని పీపీఆర్

- జిల్లాలో ముమ్మరంగా వ్యాక్సినేషన్
- గొర్రెలు, మేకలకు పారుడు వ్యాధి నుంచి రక్షణ

జిల్లాలో గొర్రెలు, మేకలు 3.08 లక్షలు

వ్యాక్సినేషన్ పూర్తయిన జీవాలు 66,346

దేవరాపల్లి: ఎంతోమందికి జీవనాధారమైన జీవాల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మేకలు, గొర్రెలను సంరక్షించడమే ధ్యేయంగా పశుసంవర్ధక శాఖ పెద్దఎత్తున వ్యాధి నిరోధక టీకాలు వేస్తోంది. ప్రాణాంతకమైన పారుడు వ్యాధి సోకి మృత్యువాత పడకుండా పీపీఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. గతంలో మాదిరిగా పశువుల ఆస్పత్రుల చుట్టూ తిరగకుండా నేరుగా జీవాల వద్దకే వెళ్లి టీకాలు వేసేలా ప్రణాళికలు రూపొందించారు. జిల్లాలోని 24 మండలాల పరిధిలో 3 లక్షల 8 వేల 400 గొర్రెలు, మేకలు ఉన్నాయి. ఇప్పటి వరకు 66 వేల 346 గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాక్సినేషన్ పూర్తి చేశారు. మిగిలిన జీవాలకు సైతం ఈ నెలాఖరులోగా వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వ్యాక్సిన్ వేసిన గొర్రెలను, మేకలను సులభంగా గుర్తించేందుకు ప్రత్యేక నంబర్ కలిగిన ట్యాగ్‌లను పశు వైద్య సిబ్బంది వేస్తున్నారు.

వ్యాధి ఇలా సోకుతుంది..

వైరస్ వలన మేకలు, గొర్రెలకు పారుడు వ్యాధి సోకుతుంది. మేకల కంటే గొర్రెల్లో చిన్నవాటికి అధికంగా సోకి మరణాలు కూడా ఎక్కువగా సంభవిస్తాయి. కొత్తగా కనుగోలు చేసిన గొర్రెలు, మేకలను మందలో కలపడం ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ప్రతీ ఏటా జనవరి నుంచి ఆగస్టు మధ్య ఈ వ్యాధి తీవ్రత అధికంగా ఉంటుంది. వ్యాధి సోకిన గొర్రెలు, మేకల్లో 106 నుంచి 108 డిగ్రీల వరకు జ్వర తీవ్రత ఉంటుంది. జ్వరం ప్రారంభమైన రెండు లేదా మూడు రోజుల తర్వాత పలుచటి, నలుపు రంగు విరోచనాలు అవుతాయి. నోటి చిగుళ్లు, పెదవులు, నాలుకపై పొక్కులు ఏర్పడతాయి. ఆ తర్వాత అవి వాచి మేత మేయలేక వారం లేదా పది రోజుల్లో మరణిస్తాయి. వ్యాధి సోకిన మందలో 50 నుంచి 70 శాతం మేర జీవాలు మరణించే ప్రమాదం ఉంటుంది.

నివారణ ఇలా ....

పీపీఆర్ టీకాలు ప్రతి ఏటా జనవరిలో వేయించుకోవాలి. గొర్రెలు, మేకలను ఉంచే పాకలను, 5 శాతం ఫార్మాలిన్ లేదా ఫినాయిల్ ద్రావణంతో శుభ్రపరచడం ద్వారా వైరస్ నశిస్తుంది. ప్రత్తి, మిరప తోటల్లో క్రిమిసంహారక మందులు చల్లిన పంటల అవశేషాలు మేతగా తినడం వలన కలిగే లక్షణాలు పీపీఆర్ వ్యాధిని పోలి ఉంటాయి. ఈక్రమంలోనే వ్యాధి నిర్ధారణ సరిగ్గా చేసి సకాలంలో టీకాలు వేయించాలి.



గొర్రెలు, మేకల గుర్తింపునకు ట్యాగ్‌లు వేస్తున్న దృశ్యం



పెదనందిపల్లిలో గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాక్సినేషన్ చేస్తున్న పశు సంవర్ధకశాఖ సిబ్బంది


సకాలంలో టీకాలు



నాకు 80 మేకలు, 20 గొర్రెలు ఉన్నాయి. పశు వైద్యులు నేరుగా జీవాల వద్దకు వచ్చి టీకాలు వేస్తున్నారు. సకాలంలో టీకాలు వేయడంతో పారుడు వ్యాధి బారిన పడకుండా రక్షించుకుంటున్నాం. గత ప్రభుత్వం హయాంలో సకాలంలో వేయకపోవడంతో తమ జీవనాధారనమైన జీవాలు మృత్యువాత పడి తీవ్రంగా నష్టపోయేవారం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.

– జి.పాలవెల్లి, గొర్రెలు, మేకల పెంపకదారుడు, తిమిరాం

ముమ్మరంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం



జిల్లాలో పీపీఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. పారుడు వ్యాధితో ఎక్కడా గొర్రెలు, మేకలు మృత్యువాడ పడకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. జిల్లాలో ఇప్పటి వరకు 21.51 శాతం మేర వ్యాక్సినేషన్ పూర్తి చేశాం. ఈ నెలాఖరులోగా మిగిలిన జీవాలకు వ్యాక్సినేషన్ పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నాం.

– బి.ప్రసాదరావు, పశు సంవర్ధకశాఖ జిల్లా అధికారి

అయ్యన్న పాత్రుడు సైకో



- ఎర్రగెడ్డ పిచ్చాస్పత్రిలో చేర్పించాలి
- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్


నర్సీపట్నం: సైకోలా ప్రవర్తిస్తున్న మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడిని ఎర్రగెడ్డ పిచ్చాస్పత్రిలో చేర్పించాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హత్యా రాజకీయాలు చేసింది చంద్రబాబు, అయ్యన్నపాత్రుడేనని అన్నారు. వారు హత్యా రాజకీయాలు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి ఆయన చావుకు వారు కారణమయ్యారని చెప్పారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అయ్యన్నపాత్రుడు పిచ్చెక్కి మాట్లాడుతున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభంజనంలో టీడీపీ 23 సీట్లకు పరిమితమైందని తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో 23 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోబోమన్నారు.

కేకే లైన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్

- 8 వ్యాగన్లు బోల్తా
- నిలిచిన రైళ్ల రాకపోకలు
- రెండు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు రద్దు



సాక్షి, పాడేరు: కొత్తవలస–కిరండూల్ రైల్వేలైన్‌లో శుక్రవారం ఉదయం 11.30 గంటల సమయంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఒడిశాలోని కోరాపుట్ జిల్లా సుకు స్టేషన్‌కు సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో 8 వ్యాగన్లు చెల్లాచెదురయ్యాయి. విశాఖ నుంచి కిరండూల్‌కు ఈ గూడ్స్ రైలు ఖాళీగానే వెళుతోంది. గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో కేకే లైన్‌లో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. శుక్రవారం ఉదయం విశాఖ నుంచి కిరండూల్ బయలుదేరిన పాసింజర్ రైలును అరకులోయ వరకే నడిపారు. అరకులోయ స్టేషన్ నుంచి మధ్యాహ్నం విశాఖకు పాసింజర్ రైలును పంపారు. అలాగే కిరండూల్ నుంచి రావాల్సిన పాసింజర్ రైలును ఒడిశాలోనే నిలిపివేశారు. విశాఖపట్నం నుంచి రాత్రి నడిచే రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. ఈ మార్గంలో గూడ్స్ రైళ్లు కూడా ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ట్రాక్ పునరుద్ధరణ పనులు చేపట్టారు.



పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

గృహ సారథులే విజయ వారధులు

కశింకోట: గృహ సారథులే వైఎస్సార్‌సీపీని విజయ బాటలో నడిపించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. కశింకోట, తేగాడ గ్రామాల్లో 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గృహ సారథులు, కన్వీనర్లకు విధి విధానాలపై అవగాహన కల్పించారు. గృహ సారథులు, కన్వీనర్ల విధులు వచ్చే నెల 18 నుంచి ప్రారంభమవుతాయన్నారు. గ్రామ వలంటీర్లతో పాటు కలిసి వెళ్లి మార్చి 1న పింఛన్‌దారులకు పింఛన్ సొమ్ము అందజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసేలా కృషి చేయాలని, టీడీపీ మోసాలపై రూపొందించిన కర పత్రాలను పంపిణీ చేయాలని, ప్రతీ ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని, వారి అనుమతితో ఇంటి తలుపుపై జగనన్న బొమ్మతో ఉన్న స్టిక్కర్‌ను అతికించాలని తెలిపారు. తటస్థంగా ఉన్న వారిని గుర్తించి వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గు చూపేలా చూడాలన్నారు. ప్రతీ ఇంటికి వైఎస్సార్ కిట్ అందించాలన్నారు. ఇంటింటికీ కుళాయిలు మంజూరు చేయడంలో జిల్లా దేశంలోనే పదవ స్థానంలో అనకాపల్లి నిలిచిందన్నారు.

సుధాకర్ విజయానికి కృషి

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని మంత్రి కోరారు. మండలంలో సుమారు 1400 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని తెలిపారు. వారందరితో ఎన్నికల్లో ఓటు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, మండలాధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు పెంటకోట జ్యోతి, నమ్మి మీనా, ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా గున్నయ్యనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిశోర్, ఉపాధ్యక్షుడు కరక సోమునాయుడు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, ఆర్ఈసీఎస్ మాజీ డైరెక్టర్ పెంటకోట శ్రీనివాసరావు, పార్టీ నాయకుడు దాసరి బాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ ముఖ్య శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్

గొలుగొండ: మహాశివరాత్రి సందర్భంగా దారమఠం శివాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు, దేవదాయశాఖ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. దారమఠాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులతో పాటు వ్యక్తి గత వాహనాలు మినహా ఇతర వాహనాలకు అనుమతులు ఇవ్వరాదని తెలిపారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ రమణయ్య, గొలుగొండ ఎస్ఐ నారాయణరావు, ఆలయ కమిటీ సభ్యుడు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



దారమఠం పరిసరాలను పరిశీలిస్తున్న నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్

రాష్ట్రంలో విద్యా విధానం భేష్



ట్యాబ్‌ను పరిశీలిస్తున్న సునీతా మిట్టల్



హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో బృందం సభ్యులు



కశింకోటలోని డీపీఎన్ హైస్కూల్ సందర్శనలో ఢిల్లీ ఎస్‌సీఈఆర్‌టీ బృందం

ప్రభుత్వ స్కూళ్ల పరిశీలనలో ఢిల్లీ ఎస్‌సీఈఆర్‌టీ బృందం

అనకాపల్లిటౌన్/కశింకోట : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న విద్యా విధానం చాలా బాగుందని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్(ఎస్‌సీఈఆర్‌టీ) ప్రతినిధి రోనూ చౌదరి అన్నారు. అనకాపల్లిలోని వేల్పులవీధి బాలికోన్నత పాఠశాల, కశింకోటలోని డీపీఎన్ హైస్కూల్‌ను శుక్రవారం రోనూచౌదరి నేతృత్వంలోని బృందం పరిశీలించింది. ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలకు, ఏపీ ప్రభుత్వ పాఠశాలల విద్యలో తేడాలను గమనించారు. జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, అమ్మఒడి, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లతో డిజిటల్ విద్య తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు 28 మంది సభ్యులతో కూడిన బృందం రాష్ట్రంలో ఆరురోజుల పర్యటలో భాగంగా అనకాపల్లి జిల్లాకు వచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విద్యార్థులు ఏ మేరకు సద్వినియోగపరచుకుంటున్నారో సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్(సాల్ట్) పథకం కోఆర్డినేటర్ డాక్టర్ కిశోర్‌ను వివరాలడిగి తెలుసుకున్నారు. 3, 4, 5 తరగతులను హైస్కూల్లో విలీనం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా తర్ఫీదివ్వడంపై సంతృప్తి వ్యక్తం చేసింది. పలువురు విద్యార్థులు ఇంగ్లిష్, హిందీలో మాట్లాడడంతో బృంద సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ ఢిల్లీబృందం అనకాపల్లి జిల్లాలో ప్రభుత్వ స్కూళ్లను పరిశీలించడం అభినందనీయమన్నారు. ఈ బృందానికి ఢిల్లీ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ ఎం.రామ్‌కుమార్, ఉప ప్రిన్సిపాల్ రూనా చౌదరి నాయకత్వం వహించారు. ఉప విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్, ఎంఈవో చిట్టిబాబు, హెచ్‌ఎంలు రుధిరారాణి, ఎ.శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు దేవానంద్, ప్రభాకర్, రామారావు, ఆనంద్, మోహన్, పీడీ ప్రభాకరరావు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

FREE TRAINING

■ PRAISE THE LORD: మరుకైన పేద అమ్మాయిలకు హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఫ్రీ వసతితో 120 డేస్ ప్రొఫెషనల్ ఫ్రీ-ట్రైనింగ్, HR+ కమ్యూనికేషన్ +కంప్యూటర్‌లో ప్రాక్టీస్ తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆదాయం. Age:18 & 26, డిగ్రీ/P.G/ స్మార్ట్ ఫోన్ మస్ట్, క్రొత్త బ్యాచ్ ప్రారంభం. ఫోన్: 9182242932. [HA-24111]

Real Estate

■ కూర్మన్నపాలెం to సబ్బవరం మధ్యలో క్లియర్ టైటిల్ కలిగిన స్థిరాస్తులు అమ్మే / కొనేవారు సంప్ర : A to Z రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ D.A. రామయ్య. ఫోన్: 95421 56666 [V- 3939]

BUILDING FOR SALE

■ New 3 Floor Building for Sale. Near MVGR College, Chintalavalasa. Ph : 72868 62372, 98481 55578 [V- 1747]

FLAT FOR SALE

■ 2 Bed Room gated Community Flat for Resale 1160 Sft, Near Canara Bank, Midhilapuri VUDA Colony Madhurawada. Ph : 88867 28753 [V-1741]

■ Ready to Occupy : 2BHK, 3BHK Flats in PVR Luxury Avenue Apartments Near Gayatri Engineering College, Astalakshmi Temple Back Side, DRK Raju Layout, Kommadi, Madhurawada. Ph : 89783 33888 [V-10202]

■ Tagarapuvalasa : Ready to Occupy 1050 Sft. 2BHK Flats Sale. No GST. 33 Lakhs Include Eminities. Peaceful & Healthy Location. RERA Approved. Ph : 98667 46418, 99898 61812 [V- 1724]

■ 2BHK Deluxe Flat Semi Furnished 900 Sqft. + 60Sqft Car Parking. E/F Ground Floor, Lift, DG and CCTV Available. 4 Years old at Madhura Nagar. Cont : 79787 17120, 94380 13227 [V-1473]

■ 2 BHK, Flat, MVV Highway Homes, Madhurawada, Next to NH 16. Contact: 8826452478. [WB-52961]

■ 3BHK HIG Flat #405 on 4th Floor, 1328 Sft. 69Sq.yds with All Amenities In Madhurawada, VSP Cont: Ratnam 9848296909. [H-793458]

■ MADHURAWADA- Ready to Occupy, 3BHK Deluxe Flats for Sale, 1530 W/F (Veda Nilayam), Near Govt. ITI College, Bakkannapalem. Contact : 8985078853. [C-789352]

PLOT FOR SALE

వైజాగ్, మధురవాడలోని లచ్చిరాజు లే అవుట్ నందు 1293 Sq. Yards ఖాళీ స్థలం అమ్మబడును.

Contact : 99499 92911

HOUSE FOR SALE

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V-780425]

■ పెందుర్తి మారుతి షోరూం వెనుక, JCH • సాయిపురం లే అవుట్ 125గ॥ N/S/F లో & 167 గ॥ N/F లో సెల్లార్ + 2BHK క్రొత్త ఇల్లు & స్థలములు అమ్మకం. ఫోన్: 98853 57879, 99854 49346 [V-2158]

PLOT FOR SALE

■ ఆనందపురం – పద్మనాభం రోడ్ ప్రక్కన ఊరు మధ్యలో ఇల్లులు కట్టుకున్న లే అవుట్‌లో 133 గజాల VUDA Plots Special Offer తో కలవు. ఫోన్: 96661 70208 [V-2581]

■ పెందుర్తి – గుర్రమ్మపాలెం హైవేకి 200 Mtsలో VUDA L.P., 80 Ft రోడ్డుతో S/F 289 చ॥గ॥ స్థలం అమ్మకం. ఫోన్: 92466 26848 [V-2170]

■ విజయనగరం జొన్నాడ విలేజ్‌లో VUDA ప్లాటు 400 Sq.yds, West Facing హైవేకి 1/2 కి.మీ దూరంలో అమ్మకంనకు కలదు. ఫోన్ : 89786 05566 [V-775047]

■ ఆనందపురం జంక్షన్‌కి దగ్గర్లో 2000 చ॥గజం స్థలం E/F 30feet రోడ్డుకు అనుకొని అమ్మకమునకు కలదు. గజం : 9000/- క్లియర్. టైటిల్ నో మీడియేటర్. ఫోన్: 95422 17999 [V- 10180]

■ తగరపువలస హైవేను ఆనుకొని అవంతి కాలేజీకు 5 కి.మీ దూరంలో చిప్పాడ డీసీస్ లేబరేటరీ పక్కన, డైమన్ వ్యాలీ లేఅవుట్(లక్ష్మీవిలాస్ టౌన్‌షిప్)లో 201 Sqy. E/F (55X33') స్థలం అమ్మకానికి కలదు. జి.సుగుణావతి - 99081 38190 [V-10169]

■ భోగాపురం NH-5 కి, 1/2 KM లో VMRDA, AP RERAతో "60x40" B.T రోడ్స్, బ్యాంక్ లోన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. ఫోన్ : 99855 43479, 94943 71119 [V- 326]

■ నర్సీపట్నం – పెదబొడ్డేపల్లిలో మారుతీ సుజికి షోరూం వెనుక 8౹౹2 సెంట్లు స్థలం అమ్మబడును. (కమర్షియల్ కాంప్లెక్స్‌కు అనుకూలం) ✆ : 76589 38362 [R-4822]

■ అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం పాములవాక పట్టాలమ్మగుడి దగ్గరలో 16 సెంట్లులో గల LVR కళ్యాణ మండపం సరసమైన ధరకు అమ్మకం. ✆ : 76589 38362 [R-4823]

■ 200sq.yards Plot for Sale in sqy.no 177 LP No 38/39 at Parade sipalem in Madhurawada, Visakha patnam Contact :7893622095 [HA-9172]

www.sakshi.com

VILLA FOR SALE

■ 4 BHK, North Facing, 300 Sq.Yrds Luxury Villa for Sale in HNK, Warangal. Cost: 5 Cr. Call: 9866295406. [W-1170523]

కమర్షియల్ స్థలం అమ్మకం

■ MSME గ్రీన్ పార్క్ (Opp) 3 య॥ల కమర్షియల్ స్థలం. S. కోట, బొద్దవారలో 900 య॥ JSW /MSME గ్రీన్ పార్క్ సైట్ (Opp), NH-516E కి ఆనుకొని 3 య॥ల డిజేఫామ్స్ కొబ్బరితోట 4 రోడ్లతో (రిసార్ట్స్, లే అవుట్, షాపింగ్ కా॥, కల్యాణమండపం, పెట్రోల్ బంకులకు అనుకూలం) @ 10 CR PA నెగోషియబుల్ డైరెక్ట్ పార్టీ సంప్రదించండి. ఫోన్ : 87126 57272 [V- 1726]

Services

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 4089]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 775151]

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార దాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్: 98482 99968, 98487 99968 [V-11434]

SEPTIC TANK CLEAN

■ లోవ సెప్టిక్ క్లీన్ హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఇరుగు పొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా క్లీన్ & పైప్ జామ్స్ క్లీన్ చేయబడును. ఫోన్ : 99122 86863, 82474 48219. [V-1745]

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1729]

T.V. REPAIR

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-775046]

Wanted

■ Wanted Faculty (2023-24) For All Subjects in Mahodaya Junior College. Cont : Founder Dr.MRJ Naidu : 94403 45165, 96526 45165 [V- 776854]

■ Wanted English and Maths Teacher to Teach 6th to 10th Classes For a Reputed School in Gajuwaka and Tutors (Female) with Degree Qualification. Ph : 94930 75437, parvathimaturi123@gmail.com [V- 778236]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781824]

■ మీ సొంత ఏరియాలో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు స్త్రీ/పురుష అభ్యర్థులు కావలెను. జీతం : 15వేలు+ TA. సంప్ర : 79897 36700, 96188 04609 [V- 776998]

■ గాజువాకలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు టెలికాలర్స్ (Female) కావలెను. వెంటనే సంప్రదించండి. ఫోన్: 98485 77745, 96666 94545 [V- 778235]

■ ఆరిలోవ, పెందుర్తి ఏరియాల్లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 11 వేలు ఫోన్ : 97057 67888 [V- 1748]

■ SBI లైఫ్‌లో చేయుటకు అడ్వైజర్స్ MF కావలెను. Govt. & PVT Rtd. ఎంప్లాయిస్ హోమ్, పర్సనల్ లోన్స్ ఇప్పించే మార్కెటింగ్ పర్సన్స్ (M) & H. వైఫ్స్ P/F టైం సంప్ర : 63029 77110 [V- 1749]

■ SBI లైఫ్‌లో ఎంప్లాయిగా జాబ్ చేయుటకు M/F కావలెను. హోదా : D.M, A.M, SAM ఏదైనా సంవత్సరం అనుభవం గల మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. Qlf : డిగ్రీ, P.M 20 - 30 K. ఫోన్: 91216 24870 [V- 1750]

■ సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్, క్లీనింగ్ వర్కర్స్, ఫీల్డ్ సూపర్ వైజర్లు కావలెను. జీతం : 10 వేలు నుంచి 20వేలు, PF,ESI. RSR, Only విమల్ షోరూమ్‌పై 3వఫ్లోర్, జిల్లా కోర్టు నుంచి జగదాంబ వెళ్లే రోడ్, Vizag. : 77029 59468 [V- 731]

■ కష్టపడేతత్వం, ఎదగాలనే తపనవున్న వారికి అద్భుత అవకాశం. మీ నిత్యవసరాల ఖర్చు ద్వారా అధిక ఆదాయం పొందగలరు. ఉద్యోగులు, నిరుద్యోగులు, గృహిణులు, స్టూడెంట్‌కి పార్ట్/ఫుల్‌టైం అవకాశం. శాలరీ + ఇన్సెంటివ్స్ కలవు. ఫోన్ : 73863 48348 [V- 5635]

■ ఉద్యోగ అవకాశం : ప్రముఖ ISO స్టాండర్డ్ కంపెనీలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. 1) AGM's & మేనేజర్ ట్రైనీస్ - 30+, Rtd, కేంద్ర, రాష్ట్ర, పబ్లిక్, ప్రైవేటు, ఇన్సూరెన్స్ & మార్కెటింగ్ రంగాలలో పనిచేసిన వారు అర్హులు. గృహిణులకు ప్రాధాన్యత, నో ఫీల్డ్‌వర్క్, వర్క్‌ఫ్రమ్ హోమ్ సౌకర్యం. నెలసరి ఆదాయం + ఇతర అలవెన్స్‌లు ఇంటర్వ్యూలో నిర్ణయిస్తాం. ఫోన్ : 90145 59021, 99854 61280 [V-610]

■ త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొడానికి వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీవసతి+భోజనం.జీ.20K. ఏజెంట్స్ కమీషన్ 5K , Ph: 9848597888 [H-786834]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ J Group కంపెనీ హైదరాబాద్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000/- to 40,000/-+ కమీషన్. Qualification: 10th, Inter, Degree. ఫోన్: 96666 10433. [HA-741]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అద్దెకు • అమ్మకం • రియల్ ఎస్టేట్ • ఫర్నిచర్స్ • ఆటోమొబైల్స్ • కంప్యూటర్స్ • సర్వీసెస్ • కావలెను

అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం

విలేజ్ క్లినిక్‌ల్లో వైద్య సేవలు భేష్

- కేంద్ర బృందం



ప్రజలతో మాట్లాడుతున్న కేంద్ర బృంద సభ్యులు

సబ్బవరం: రాష్ట్రంలో ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్‌లలో వైద్యసేవలు సంతృప్తికరంగా ఉన్నాయని కేంద్ర వైద్యబృందం ప్రశంసించింది. 'ఆయుష్మాన్ భారత్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాటజంగాలపాలెంలోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను కేంద్ర వైద్యుల బృందం సందర్శించింది. ఇక్కడ గ్రామస్తులతో బృంద సభ్యులు మాట్లాడి.. విలేజ్ హెల్త్ క్లినిక్‌లో అందుతున్న వైద్య సేవలు, మందులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. డీఎంహెచ్‌వో డాక్టర్ ఎ.హేమంత్, డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్యోతి, డీఎల్‌వో శారదాబాయి, సబ్బవరం మెడికల్‌ఆఫీసర్ ఎస్.చక్రవర్తి, ఏఎన్‌ఎం విజయ, వైద్యసిబ్బంది శాంతి,భవాని పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



సుబ్బయ్యమ్మ(ఫైల్)

మాకవరపాలెం: మండలంలోని కొండలఅగ్రహారం గ్రామానికి చెందిన గూడూరు సుబ్బయ్యమ్మ (106) అనే శతాధిక వృద్ధురాలు శుక్రవారం మృతి చెందారు. వారం రోజుల క్రితం వరకూ ఆరోగ్యంగా ఉన్న ఆమె, అనారోగ్యానికి గురవడంతో మృతిచెందినట్టు బంధువులు తెలిపారు. సుబ్బయ్యమ్మ నాలుగు తరాల వారిని చూసినట్టు చెప్పారు. ఆమెకు ఆరుగురు కొడుకులు, ఒక కూతురు సంతానం. మనుమలు, మనిమనుమలు కలిపి 50 మంది ఉన్నారు.

రైలు ఢీ కొట్టి వ్యక్తి మృతి



రైలు ఢీకొట్టి మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

పాయకరావుపేట : నాగరాజుపేట రైల్వేగేటు సమీపాన రైలు ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందినట్లు తుని రైల్వేపోలీసు ఎస్ఐ షేక్ అబ్దుల్ మారుఫ్ తెలిపారు. సాయంత్రం 3 గంటల సమయంలో ఆ వ్యక్తి రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టిందని తెలిపారు. మృతుడి వద్ద ఏవిధమైన వివరాలు లేవని, మృతదేహాన్ని తుని ఏరియా ఆస్పత్రి తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో వస్తువులు దగ్ధం

అనకాపల్లిటౌన్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లో గృహోపకరణాలు దగ్ధమై రూ.60వేలు ఆస్తి నష్టం జరిగిందని అనకాపల్లి అగ్నిమాపకశాఖ అధికారి నర్సింగరావు శుక్రవారం చెప్పారు. స్థానిక కోట్నివీధికి చెందిన సాలాపు శ్రీనివాసరావు ఇంట్లో శుక్రవారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా కొన్ని వస్తువులు కాలిపోయాయి. అదే సమయంలో ఆ ఇంట్లో ఉన్న కుమారి స్వల్ప అస్వస్థతకు గురవడంతో స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు.

వికలాంగ సమాఖ్య నిధులు పక్కదారి!

- స్పందనలో ఫిర్యాదు
- విచారణ చేపట్టిన అధికారులు



నిధులు పక్కదారి పట్టడంపై స్త్రీశక్తి భవన్‌లో విచారణ చేపట్టిన అధికారులు

రోలుగుంట : మండలంలో వెలుగు కార్యాలయం ద్వారా 2006 లో వికలాంగులకు జీవనోపాధి కోసం ఇచ్చిన సుమారు రూ.40 లక్షలు పక్కదారి పట్టాయని ముప్పెన వెంకటరమణ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంబంధిత అధికారుల స్థానిక స్త్రీశక్తి భవన్‌లో విచారణ చేపట్టారు. ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా డీఆర్‌డీఏ పరిధిలో రోలుగుంట మండలంలో గల వికలాంగ సమాఖ్యలో గల 63 గ్రూపులకు సుమారుగా రూ.43 లక్షలను వికలాంగుల జీవనోపాధి కోసం ఎంసీపీ రూపంలో చిన్న సంఘాల సభ్యులకు అందించారు. అలాగే 2021 నాటికి సుమారు రూ.14 లక్షలు ఎఫ్‌డీ రూపంలో ఉన్నట్టు, చిన్న సంఘాల పేరు మీద రూ.40 లక్షల అప్పు నిల్వ ఉన్నట్టు అధికారులు చెబుతున్నారని, అప్పటి నుంచి నేటికి ఒక రూపాయి కూడా రకవరీ చేయలేదని, రుణం పొందిన వారు వివరాలు బయటపెట్టకుండా అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చారని దీనిపై సమగ్ర విచారణ చేయాలని గత వారం స్పందనలో ముప్పెన వెంకట రమణ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దీని విచారణ బాధ్యతలను ఆ శాఖ డీపీఎంలు శ్రీనివాస్, వరప్రసాద్, ఏరియా కో–ఆర్డినేటర్లకు ఉన్నతాధికారులు అప్పగించారు. వారు శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో ఆయా సంఘాల వికలాంగ సభ్యులను, అప్పట్లో పని చేసిన ఏపీఎం, సీసీలు, ఎంసీఏలను రప్పించి విచారణ జరిపారు. కానీ విచారణ వివరాలను వెల్లడించలేదు. విచారణ, రికార్డుల పరిశీలనలో రూ.10 లక్షలు రికవరీ అయినట్టు తెలుతుందని, మరో రెండు రోజులు ఫీల్డ్‌స్థాయిలో విచారణ చేసి లబ్ధిదారుల కుటుంబాలను కూడా కలిసి లోతుగా విచారణ జరపాల్సి ఉందని విచారణ అధికారులు విలేకరులతో పేర్కొన్నారు.

విచారణ కమిటీ నియామకం



కేజీహెచ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు

మహారాణిపేట (విశాఖ దక్షిణ) : కేజీహెచ్‌లో పసికందు మృతి, అనంతరం మృతదేహాన్ని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లిన సంఘటనపై ఇద్దరు సభ్యులతో విచారణ కమిటీని నియమించారు. కేజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకృష్ణ, ఆర్ఎంవో డాక్టర్ వాసుదేవను కమిటీ సభ్యులుగా నియమిస్తూ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ మూడు రోజుల్లో విచారణ జరిపి నివేదిక సమర్పిస్తుంది.

ఇద్దరు నర్సులకు చార్జి మెమోలు

కేజీహెచ్ పిల్లల వార్డులో పసికందు మృతిపై సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించారు. వార్డులో ఇద్దరు నర్సులకు చార్జి మెమోలు జారీ చేశారు. వారం రోజుల వ్యవధిలో సమాధానం ఇవ్వాలని ఆదేశించారు.

సమగ్ర విచారణకు డిమాండ్

కేజీహెచ్ నుంచి పసికందు మృతదేహాన్ని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లిన సంఘటనలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, దీనిపై సమగ్ర విచారణ చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు కోరారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్, ఇతర వైద్యులు, ఎస్టీ సెల్ ఇన్‌చార్జి రామకృష్ణతో రవిబాబు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ ఈ సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. పలు శాఖల సమన్వయ లోపం కనిపిస్తోందని, ఇలాంటి సంఘటన మరోసారి పునరావృతం కాకూడదన్నారు. పాడేరు ఆస్పత్రిలో చేరిన మహేశ్వరికి నొప్పులు రాకపోయినా వైద్యులు డెలివరీ చేశారని, ఫలితంగా బిడ్డ అనారోగ్యంతో పుట్టారని రవిబాబు అన్నారు. కేజీహెచ్‌లో పసిబిడ్డకు చికిత్స అందిస్తున్న వైద్యులు వెంటిలేటర్ ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. ఈ క్రమంలో పసికందు గురువారం ఉదయం 7.50 గంటలకు చనిపోతే... ఎస్టీ సెల్‌కు 9.50 గంటలకు సమాచారం ఇచ్చారని, ఇందులో సమన్వయ లోపం ఉందని, దీనిపై సమగ్ర విచారణ చేయాలని డీఎంఈకి ఫోన్ చేసి కోరారు. చనిపోయిన తర్వాత ఒక గంట ఉంటే అంబులెన్సు ఏర్పాటు చేసేవారన్నారు.

శిశువు మృతిపై విచారణ

ముంచంగిపుట్టు: మండలంలోని కుముడ గ్రామానికి చెందిన మత్స్యరాజు, మహేశ్వరి దంపతుల శిశువు మృతిపై కలెక్టర్ ఆదేశాల మేరకు ఏడీఎంహెచ్‌వో లీలాప్రసాద్ విచారణ నిర్వహించారు. గురువారం విశాఖ కేజీహెచ్‌లో మృతిచెందగా, శిశువు మృతదేహాన్ని స్కూటీపై తరలించడం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ సుమిత్‌కుమార్ వెంటనే స్పందించి పాడేరు నుంచి అంబులెన్సులో గ్రామానికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై ఆయన విచారణకు ఆదేశాలు జారీ చేయడంతో ఏడీఎంహెచ్‌వో కుముడ గ్రామానికి శుక్రవారం వెళ్లారు. శిశువు మృతికిగల కారణాలపై బాధితుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

క్లుప్తంగా

ఘనంగా గౌరీపరమేశ్వరుల ఊంజల్ సేవ



గౌరీపరమేశ్వరుల ఊంజల్ సేవలో అర్చకులు, భక్తులు

అనకాపల్లిటౌన్ : గవరపాలెం గౌరీపంచాయతన దేవాలయంలో గౌరీపరమేశ్వరుల 177వ ఉంజల్ సేవా కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. దేవాలయ అర్చకులు అంపోలు గోపాలకృష్ణ శర్మ, పొందూరు సూర్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో మళ్ల అప్పారావు అరుణ దంపతులు నిర్వహించారు. గౌరీపరమేశ్వరి అమృతవర్షిణి బృందం కోలాటం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రి శివసూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



కళాశాల ప్రిన్సిపాల్ శంకర్

సబ్బవరం: సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ శుక్రవారం తెలిపారు. అర్థశాస్త్రం సబ్జెక్టును ఆంగ్ల మాధ్యమంలో బోధించాలని పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై నెట్/స్లెట్ పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. అభ్యర్థులు విద్యార్హత, బోధనానుభవానికి సంబంధించి ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు జెరాక్స్ సెట్‌తో డెమో క్లాస్ నిర్వహించడానికి ఈ నెల 20న ఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరు కావాలని పేర్కొన్నారు.

ఘనంగా ఫేర్‌వెల్



కశింకోట సెయింట్ జాన్స్ స్కూల్లో విద్యార్థుల ప్రదర్శన

కశింకోట : స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్లో సీబీఎస్‌ఈ టెన్త్ విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు శుక్రవారం ఆట పాటలతో ఘనంగా వీడ్కోలు పలికారు. టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించి, ఉన్నత చదువుల్లో రాణించాలని అభిలషించారు. స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబుల్‌కుమార్, కరస్పాండెంట్ బత్తుల అనూరాధ, అకడమిక్ ఇన్‌చార్జి రూపానంది, ప్రిన్సిపాళ్లు శైలజ, మహేష్ పాల్గొన్నారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శుక్రవారం 8,780 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్	3,840	4,160
మొదటి రకం	3,320	3,620
రెండో రకం	3,040	3,520
మూడో రకం	2,930	3,060

అనకాపల్లి సినిమాలు

సార్	- రాజా
అమిగోస్	-సత్యనారాయణ స్క్రీన్-1
క్వాంటమేనియా(3డీ)	- సత్యనారాయణ స్క్రీన్-2
వినరో భాగ్యము విష్ణుకథ	-షిర్డిసాయి
క్వాంటమేనియా(3డీ)	-పర్తిసాయి
వీరసింహారెడ్డి	-వెంకటేశ్వర
శ్రీదేవి శోభన్‌బాబు	- శ్రీసత్య
వాల్తేరు వీరయ్య	- రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్ : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 91 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-13 యూనిట్లు , బీ పాజిటివ్-42 యూనిట్లు, బీ నెగిటివ్-1 యూనిట్, ఓ పాజిటివ్ 29 యూనిట్లు, ఓ నెగిటివ్-2 యూనిట్, ఏబీ పాజిటివ్-4 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్ : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శుక్రవారం 384 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న 328 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ (9441108144)ని సంప్రదించవచ్చు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601

ఓం శివోహం రుద్ర నామం భజేహం

- నేడు మహాశివరాత్రి
- ప్రత్యేక పూజలకు ముస్తాబయిన శివాలయాలు
- విద్యుత్ దీపాలంకరణలో శైవ క్షేత్రాలు

పరమేశ్వరుడు లింగరూపంలో ఉద్భవించిన రోజే శివరాత్రి. శనివారం(18న) ఆ మహా పుణ్యదినం. దేవుళ్లంతా నిండుగా అలంకారాలతో కనిపిస్తుంటారు. కానీ శివుడు మాత్రం నిరాకారుడిగా, అర్ధనారీశ్వరుడిగా, ఇంకోసారి ఒళ్లంతా విభూది చారలతో మాత్రమే కనిపిస్తాడనుకుంటే పొరపాటే. శంకరుడు కూడా సర్వాలంకార భూషితుడే. ఆ రూపాలే తత్పురుషం, అఘోరం, సద్యోజాతం, వామదేవం, ఈశానం. అభిషేక ప్రియమైన లింగ రూపం(సద్యోజాతం), సకుటుంబంతో సర్వాలంకారభూషితునిగా ఇళ్లల్లో కనిపించే ఫొటో(వామదేవం)లు మాత్రమే మనకు సుపరిచితం శివరాత్రి రోజున శివుడికి అభిషేకం/శివారాధన పరమపవిత్రంగా జ్యోతిష శాస్త్రం చెప్తోంది.



రంగులతో ముస్తాబైన భోగలింగేశ్వరాలయం

అనకాపల్లిటౌన్ : క్షీరసాగర మథనంలో లోకాల్ని దహించే హాలాహలాన్ని పరమ శివుడు తన గరళమందు నిలిపి ముల్లోకాలను కాపాడినది కూడా ఇదే శివరాత్రి రోజున అని పురాణ ప్రతీతి. శివ అంటే శుభం, ఆనందం, కైవల్యం అని అర్థాలున్నాయి. శివరాత్రి వేళ అభిషేక ప్రియుడైన శివుడి లింగాన్ని మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, నమక-చమకాలు, పురుష సూక్తం ఇలా ఏదో ఒక తీరున పూజిస్తే శివుడి అనుగ్రహం లభిస్తుందని భక్తుల విశ్వాసం. అంతటి మహిమాన్విత మహా శివరాత్రి వేడుకలకు పట్టణ, మండల పరిధిలోని శివాలయాలు ముస్తాబయ్యాయి.

- వేల్పులవీధి శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి, గవరపాలెం భోగలింగేశ్వరస్వామి, సిద్ధిలింగేశ్వరస్వామి, సాధువుల ఆలయం, చిన్నవీధి చౌడేశ్వరి సాంబమూర్తి ఆలయం, ఉమారామలింగేశ్వరస్వామి ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. దీంతో రాత్రిపూట ఈ ఆలయాలు ధగధగలాడుతున్నాయి. ఈ ఆలయాల్లో శివరాత్రి రోజు ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు జరగనున్నాయి. మరికొన్ని ఆలయాల్లో స్వామివారి కల్యాణోత్సవానికి నేత్రపర్వంగా ఏర్పాట్లు చేస్తున్నారు.
- స్థానిక పాతబెల్లం మార్కెట్‌తోపాటు పలు చోట్ల జాగారం చేసే భక్తుల కోసం ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే కాశీ విశ్వేశ్వరాలయంతోపాటు భోగలింగేశ్వరస్వామి ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, షామియానాలు, తాగునీరు, వసతి ఏర్పాట్లు చేశారు. ఆలయాల వద్ద శివపార్వతుల విద్యుత్ సెట్టింగ్‌లు పలువురిని ఆకర్షిస్తున్నాయి.
- కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు శివరాత్రిని పురస్కరించుకొని పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆఖరి రోజు ఆలయానికి కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర మహా సరస్వతి స్వామీజీ రానున్నారు. ఆ రోజు స్వామిజీల శోభాయాత్రతో శివరాత్రి మహోత్సవాలు భారీ వేడుకల మధ్య ముగియనున్నాయి.
- గ్రేటర్ విశాఖ విలీనగ్రామమైన కొత్తూరు నర్సింగరావుపేట శివాలయంవీధిలో కొండపైన ప్రతిష్ఠించబడిన ఉమారామలింగేశ్వరాలయం, పట్టణంలోని గౌరీ పంచాయతన ఆలయంతోపాటు గవరపాలెం పరమేశ్వరి పార్కు వద్ద శివరాత్రి వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు.
- గవరపాలెం పరమేశ్వరి పార్కువద్ద జాగరణ చేసే భక్తుల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. శివపార్వతుల లైటింగ్ ఆకట్టుకుంటోంది.

కశింకోట : కశింకోటలోని పురాతన సర్వ మంగళాంబ సమేత త్రిపురాంతకస్వామి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం ,రాత్రి లింగోద్భవ పూజలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు అర్చకులు వి.శంకరం, వి.చిదంబరం, వి.కృష్ణ తెలిపారు.

- కస్పావీధిలోని సాంబమూర్తి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు అర్చకుడు వెయ్యి దళముల ప్రసాద్ చెప్పారు.
- వెదురుపర్తిలోని స్వయంభూ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు జరపడానికి సన్నాహాలు చేశారు.
- బయ్యవరం, పేరంటాలపాలెం, సోమవరం, నూతలగుంటపాలెం, సోమవరం, కన్నూరుపాలెం శివాలయాలు, అమీన్‌సాహెబ్‌పేటలో సాంబశివుని ఆలయం, తాళ్లపాలెం సంతలో రామలింగేశ్వరస్వామి ఆలయం, బంగారయ్యపేటలో బసవేశ్వరస్వామి ఆలయం, ఉగ్గినపాలెంలో ఉమా సోమేశ్వరస్వామి ఆలయం, చింతలపాలెంలో కాశీవిశ్వేశ్వరుని ఆలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



గొలగాంలో కనకదుర్గ ఆలయం వద్ద శివరాత్రి పూజలకు ముస్తాబు చేసిన శివలింగం



విద్యుత్ కాంతులతో గౌరీపంచాయతన ఆలయం



కశింకోటలో త్రిపురాంతకస్వామి ఆలయం



పరమేశ్వరిపార్కు వద్ద శివపార్వతుల విగ్రహాలు



కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



సమస్యలపై ఆరా తీస్తున్న సర్పంచ్, అధికారులు

అనకాపల్లి రూరల్: మండలంలోని తుమ్మపాల పంచాయతీ 4, 5 వార్డుల సమస్యలను సర్పంచ్ తట్ట పెంటయ్యనాయుడు దృష్టికి వార్డు సభ్యులు సుధీర్ నందిన, పట్నాల విజయ తీసుకెళ్లారు. గతంలోనే వారు తాము ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల్లో నెలకొన్న సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ రెండు వార్డుల్లో వున్న మంచినీటి పైపులైన్ సమస్య, డ్రైనేజీ సమస్యలపై ఇంజినీర్లతో కలిసి సర్పంచ్ శుక్రవారం ఆరా తీశారు. ఈ సమస్యలను పరిష్కరిస్తామని ఏఈలు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఈవో కె.శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. అదే విధంగా కొత్తపేట వీధి, కంచరపేటలో వున్న డ్రైనేజీ సమస్యను కూడా పరిష్కరిస్తామని సర్పంచ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవ్వ శ్రీను, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఉమ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాస కల్యాణం రేపు

అనకాపల్లిటౌన్ : గవరపాలెం శ్రీహరి సేన సేవా సమితి ఆధ్వర్యంలో భీమునిగుమ్మంలో ఆదివారం శ్రీనివాస కల్యాణం నిర్వహించనున్నట్లు సేవా సమితి వ్యవస్థాపకురాలు దాడి రాజేశ్వరి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. భీమునిగుమ్మం వెంకటేశ్వరస్వామి దేవాలయం, నూకాంబిక దేవాలయాల్లో తొలుత పసుపు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కుంకుమార్చన అనంతరం వేంకటేశ్వరస్వామిని గవరపాలెం పురవీధుల గుండా ఊరేగించి, ఉదయం 11 గంటలకు శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కల్యాణంలో పాల్గొనే భక్తులకు మధ్యాహ్నం అన్నసమారాధన ఉంటుందన్నారు.

ఘనంగా ముగిసిన మరిడిమాంబ జాతర



అమ్మవారి గరగలను ఊరేగిస్తున్న కమిటీ సభ్యులు



ఆకట్టుకున్న స్టేజ్ ప్రోగ్రాం

అనకాపల్లిటౌన్ : స్థానిక విజయరామరాజుపేట శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం గురువారం రాత్రి నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో ఘనంగా ముగిసింది. అమ్మవారి గరగలను పేట పురవీధుల గుండా మేళతాళాల మధ్య ఊరేగించారు. రాత్రి ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన స్టేజ్ ప్రోగ్రాంలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆళ్ల శివరామసత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పలకా రాము, వైస్‌చైర్మన్ బొబ్బిలి అప్పారావు, కోశాధికారి పిట్ల బుడ్డేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఉగ్గిన నర్సింగరావు, భక్తులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం



జి.భీమవరంలో జగనన్న ఇళ్లను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి మోహనరావు

కశింకోట : మండలంలోని జి.భీమవరంలో నిర్మిస్తున్న వైఎస్సార్ జగనన్న లేఅవుట్‌లో గృహ నిర్మాణాలను మండల ప్రత్యేక అధికారి బి.మోహనరావు శుక్రవారం పరిశీలించారు. వచ్చే ఉగాదికి గృహ ప్రవేశాలు చేసేలా ఇళ్లను పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. లక్ష్యం చేరుకోవడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సుందరయ్యపేటలో లేఅవుట్‌ను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కొంకి అప్పారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దశల వారీగా వార్డు సమస్యల పరిష్కారం



కొత్తగా నిర్మించిన బ్రిడ్జిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ మందపాటి సునీత, స్థానిక నేతలు

అనకాపల్లిటౌన్ : దశల వారీగా వార్డు ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్టు 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత అన్నారు. వార్డు పరిధిలో ఆర్టీసీ కాంప్లెక్స్ పల్లెలవారి దిబ్బవీధిలో శుక్రవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు పరిధిలో మొదటి దశలో డ్రైనేజీ, రహదారి వ్యవస్థను మెరుగు పరిచేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. శారదాకాలనీ, నర్సింగరావుపేట, విజయరామరాజుపేట, గాంధీనగరం ప్రాంతాల్లో డ్రైనేజీ, రహదారులు, పార్కులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇప్పటికే పల్లెలవారి దిబ్బవీధిలో డ్రైనేజీపై బ్రిడ్జి నిర్మించామని, త్వరలో రహదారులు, వీధికాలువలు నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, పార్టీ నేతలు దాడి భోగలింగేశ్వరరావు, కర్రి భాస్కరరావు, గైపూర్ రాజు, మళ్ల బలరామ్, గొన్నబత్తుల రమణ, త్రినాథ్, పలకా చంటి, తాకాశి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుపై అవగాహన



నవధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

అనకాపల్లి రూరల్: మండలంలోని కుంచంగి, ఆర్‌వీ పాలెం గ్రామాల్లో పీఎండీఎస్ నవధాన్యాల సాగుపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్ వర్మ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల గురించి వివరించారు. రసాయనిక ఎరువులు, పురుగు మందుల్లేని ప్రకృతి సేద్యం చేయాలని సూచించారు. ఈ మేరకు సప్త సూత్రాలు, ఘన, ద్రవ జీవామృతం, సామూహిక కషాయాల తయారీపై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన ఆహారం పండించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంతా తమ ఇళ్ల వద్ద కిచెన్ గార్డెన్ వేసుకోవాలని, వాటి ద్వారా వచ్చిన కాయగూరలను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు అప్పలరాజు, సత్యారావు, రమణ, కుమారి, మోహిని, హేమ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

అనకాపల్లిటౌన్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ప్రతీ నెల ఒకటో తేదీన ప్రభుత్వ ఉపాధ్యాయుల జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు కె.వి.ఎల్.గణేష్ కోరారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాధరరావుకు శుక్రవారం వినతిపత్రం అందించారు. పెండింగ్ డీఏలు, పీఎఫ్, ఈఎల్ బకాయిల చెల్లింపు తదితర డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ ప్రధాన కార్యదర్శి డి.నూకేష్, సభ్యులు నరసయ్యనాయుడు, కన్నారావు, రామకృష్ణ, ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లలో వసతుల మెరుగుకు చర్యలు



తాళ్లపాలెం గురుకుల పాఠశాలను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి మోహనరావు

కశింకోట : మండలంలోని వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారి బి.మోహనరావు శుక్రవారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర బాలికల వసతి గృహంను పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇన్వర్టర్, తలుపులు, కిటికీలకు రెక్కలు సమకూర్చాలని విద్యార్థులు కోరారు. బీసీ బాలుర వసతి గృహంలో సెప్టిక్ ట్యాంకు కుంగిపోవడం వల్ల టాయిలెట్‌కు ఉపయోగపడటం లేదని, వసతి సరిపోవట్లేదని ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకు వచ్చారు. తాళ్లపాలెం బాలికల గురుకుల పాఠశాలలో వాడుక నీరు బయటకు వెళ్లడానికి ప్రైవేటు భూములు అడ్డంకితో మురుగునీరు నిలిచిపోయి ఇబ్బంది పడుతున్నట్టు విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలిపారు. కశింకోటలోని 2వ సచివాలయ భవన నిర్మాణాన్ని ప్రత్యేక అధికారి పరిశీలించారు. దీన్ని పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కొంకి అప్పారావు, ప్రిన్సిపాల్ మళ్ల మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి, వసతి గృహాల సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

శివరాత్రి పూజా కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దాడి రత్నాకర్

అనకాపల్లిటౌన్ : మహాశివరాత్రిని పురస్కరించుకుని శివాలయాలకు వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ అన్నారు. గవరపాలెం పెదరామస్వామి దేవాలయంలో శారదానది ఒడ్డున శ్రీ ఉమాసమేత రామలింగేశ్వర స్వామి పూజా కరపత్రాలను శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. శనివారం తెల్లవారుజాము నుంచి శివలింగానికి క్షీరాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు తెలిపారు. రాత్రి 11 గంటల నుంచి తెల్లవారు జాము 4 గంటల వరకూ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొణతాల సత్యనారాయణ, మళ్ల రాజా, పెంటకోట చిన్న, కర్రి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు



వీరబ్రహ్మేంద్రస్వామి పటం వద్ద పూజలు

కశింకోట : స్థానిక గవరపేటలోని విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చలువ పందిరి వేసి స్వామి చిత్ర పటాన్ని పెట్టి పూలమాలలతో అలంకరించి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి సందర్భంగా శనివారం వీరబ్రహ్మంద్రస్వామి ప్రతిమను గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించనున్నట్లు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు.

వసతి గృహాల్లో సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిక



మెట్టపాలెం వసతి గృహంలో సమస్యలు తెలుసుకుంటున్న మండల ప్రత్యేక అధికారులు

పరవాడ: వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై జిల్లా ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక సమర్పిస్తామని మండల ప్రత్యేక అధికారి ఎర్రన్నాయుడు చెప్పారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్‌శెట్టి ఆదేశాల మేరకు మండలంలోని వాడచీపురుపల్లి, మెట్టపాలెం, పరవాడ, లంకెలపాలెం, తానాం గ్రామాల్లోని బీసీ, ఎస్సీ బాల బాలికల వసతి గృహాలను సందర్శించారు. వసతి గృహాల్లో మౌలిక వసతులు, అమలు జరుగుతున్న మెనూ, తాగునీరు, వాటర్ సప్లై, టాయిలెట్స్, లివింగ్ రూముల స్థితిగతులను పరిశీలించామన్నారు. వాడచీపురుపల్లి, మెట్టపాలెం వసతి గృహాలు మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. తానాం రెసిడెన్షియల్ వసతి గృహంలో బాలికలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామన్నారు. పరవాడ, లంకెలపాలెం వసతి గృహాల్లో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం జిల్లా ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక సమర్పిస్తామని మండల ప్రత్యేక అధికారి ఎర్రనాయుడు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.హేమసుందర్రావు, ఎంఈవో ఎం.సునీత, వసతి గృహ అధికారులు ఉన్నారు.

మాతృభాష తల్లిలాంటిది



వసతి గృహంలో బాలికలకు తెలుగు ప్రాముఖ్యతను వివరిస్తున్న రామ్మోహనరావు

అనకాపల్లి రూరల్ : మాతృభాష తల్లిలాంటిదని, దానిని నిర్లక్ష్యం చేయవద్దని తెలుగు భాష పరిరక్షణ సమితి కన్వీనర్ కొయిలాడ రామ్మోహనరావు అన్నారు. శుక్రవారం రాత్రి అనకాపల్లి గుండాల కూడలిలోని వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహంలో జరిగిన 22వ అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు తెలుగు భాష గొప్పతనాన్ని, వ్యవహారిక భాషగా తెలుగు ఆవశ్యకతను వివరించారు. ప్రాచీన భాష హోదా కలిగిన తెలుగును నిర్లక్ష్యం చేయడం వలన భావితరాలకు జరగబోయే నష్టాన్ని తెలిపారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే తెలుగు లిపిని భవిష్యత్ తరాలు మర్చిపోయే ప్రమాదం లేకపోలేదని అభిప్రాయపడ్డారు. పద్యకవి తమ్మిరాజు తెలుగు పద్యం విశిష్టత వివరించారు. కవయిత్రి ఆర్‌వీ గాయత్రి, వార్డెన్ నవీన పాల్గొన్నారు.

ఆర్జేడీ ప్రతాపరెడ్డిపై దాడి హేయమైన చర్య

విశాఖ విద్య: ఆర్జేడీ ప్రతాపరెడ్డిపై దాడి హేయమైన చర్య అని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి. గోపీనాథ్, ఎం. శ్రీను శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో భౌతికదాడులు సరైన పద్ధతి కాదన్నారు. విద్యాశాఖ పనితీరు పురోగతికి ఆర్జేడీ ప్రతాపరెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అలాంటి అధికారులకు పీఆర్‌టీయూ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

టెన్త్‌లో జిల్లా ప్రథమ స్థానం సాధించాలి



డీఈవో వెంకటలక్ష్మమ్మకు డైరీని అందిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

అనకాపల్లిటౌన్ : జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రాష్ట్ర ఏపీటీఎఫ్ ఉపాధ్యక్షుడు తమరాన త్రినాథ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, యూనియన్ డైరీని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలో ఈ ఏడాది పదోతరగతి ఫలితాల్లో ప్రథమస్థానం సాధించాలని లక్ష్యనిర్దేశం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్.సన్యాసినాయుడు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

చురుగ్గా రక్షిత మంచినీటి పథకం పనులు

పరవాడ: జీవీఎంసీ 84 వార్డు సాలాపువానిపాలెంలో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ మంజూరు చేసిన రక్షిత మంచినీటి పథకం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని గ్రామ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సాలాపు సంతోష్ చెప్పారు. గ్రామంలో ఆరు వేల లీటర్ల కెపాసిటీ కలిగిన మంచినీటి పథకం పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆ పనులను సంతోష్ శుక్రవారం పరిశీలించారు. మంచినీటి పథకానికి నీరందించడానికి అవసరమైన మంచినీటి బోరు వెల్ వీలైనంత వేగంగా ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. వాటర్ ట్యాంకు నిర్మాణ పనుల పరిశీలనలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీను, అప్పలరాజు, సాలాపు రాజు, రామకృష్ణ, నూకరాజు, కృష్ణ, పరదేశి, సతీష్, అప్పారావు, పైడింనాయుడు, దొరబాబు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనకాపల్లి :
9010973030, 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com